ప్రజాశక్తి

మంగళవారం 24 డిసెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఓవర్ లోడ్..!

- ఇతర జిల్లాలకు కంకర, మెటల్ తరలింపు
- జి.కొండూరులో దెబ్బతింటున్న రోడ్లు
- ప్రమాదాల బారిన వాహనదారులు
- మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు?

ప్రజాశక్తి-జి.కొండూరు

ఎన్‌టిఆర్ జిల్లాలో కొందరు రవాణా శాఖ అధికారులు తమ విధుల్లో వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. మోటార్ వెహికల్ చట్టాన్ని పేదోడికి ఒకలా పెద్దోడికి మరొకలా అమలు చేస్తున్నారు. ఇది సామాన్యులకు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. మైలవరం, నందిగామ నియోజకవర్గాల పరిధిలో అధిక సంఖ్యలో బండరాయి క్వారీలు ఉన్నాయి. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల పరిధిలో ఉన్న క్వారీల నుండి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి కృష్ణాజిల్లాలో పలుచోట్లకు రోడ్ల నిర్మాణానికి, వివిధ నిర్మాణాలకు ఇక్కడి నుంచి కంకర్, మెటల్‌ను తరలిస్తుంటారు. ఈ క్రమంలో కొన్ని సంస్థలకు చెందిన లారీ యజమానులు తమ బాడుగలను, ఇంధన ఖర్చులు ఆదా చేసుకునే దిశగా పరిమితిని మించి యాక్సిల్‌పై లోడ్ వేసి ప్రమాదభరితంగా రోడ్లపై తమ వాహనాలను నడుపుతున్నారు. దీని వల్ల ఎన్టీఆర్ జిల్లాల్లో పలు రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ధ్వంసమైన రోడ్లలో ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ఇన్ని జరుగుతున్నా రవాణా శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. 18 టన్నుల సామర్థ్యం గల హైవే లారీల (టిప్పర్ల)పై 45 టన్నులకు పైగా కంకర్ లోడు చేసి తరలిస్తున్నప్పటికీ వీటిపై ఎటువంటి కేసులు నమోదు చేయడం లేదు.

మోటార్ వెహికల్ చట్టాన్ని కొందరు రవాణా శాఖ అధికారులు పేదోడికి ఒక రూల్ పెద్దోడికి మరొక రూల్‌గా మార్చేశారు. రవాణా శాఖ విధుల్లో భాగమైన పన్నులు వసూలు చేయడం, రోడ్డు భద్రతను అమలు చేయడం, వాహన తనిఖీలు మొదలైన అధికారాలను పూర్తిగా మార్చేశారు. ఇటీవల జిల్లాలోని జి.కొండూరు మండల పరిధిలో చెవుటూరు గ్రామానికి చెందిన గుంజ లక్ష్మణ్ అనే (మిగతా 2లో)

గుడివాడలో ఫిల్టర్ బెడ్‌లను పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

క్షేత్రస్థాయిలో డిప్యూటీ సిఎం పర్యటన

కంకిపాడు, గుడివాడల్లో పనుల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు, గుడివాడ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సోమవారం కృష్ణాజిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం గుడివాడ మండలంలోని మల్లయ్యపాలెం గ్రామంలో రక్షిత తాగునీటి పథకానికి సంబంధించిన పనులను పర్యవేక్షించారు. పల్లె పండుగలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గ్రామం మీదుగా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. కంకిపాడు బస్టాండ్ నుంచి గొడవర్రు మీదుగా రొయ్యూరు వెళ్లే రోడ్డును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ.3.75 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఈ రోడ్డు నాణ్యతను పరిశీలించారు. అనంతరం గుడివాడ చేరుకున్న పవన్‌కల్యాణ్‌ఖు రూరల్ మండలం మల్లాయపాలెం వాటర్ వర్క్స్ వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. మల్లాయపాలెం తాగునీటి చెరువు, హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలించిన ఆయనకు ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేసే విధానాన్ని కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా ఫొటో ప్రదర్శనను తిలకించారు. నీటి శుద్ధి పరీక్షలను వీక్షించారు. ఇటీవల పవన్‌కల్యాణ్ చొరవతో విడుదలైన రూ.2.27 కోట్లతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మరమ్మతులు చేసిన ఫిల్టర్ బెడ్ల ద్వారా సరఫరా (మిగతా 2లో)

పివి నరసింహారావుకు ఘన నివాళి 5లో

న్యాయం కోరుతూ కలెక్టర్‌కు వినతి 8లో

మచిలీపట్నం రేవతి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

మచిలీపట్నం, చల్లపల్లిల్లో నిరసనలు వార్త 7లో

త్వరలో పేర్నికి మళ్లీ నోటీసులు

కృష్ణాజిల్లా ఎస్‌పి గంగాధర్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పౌర సరఫరాల సంస్థ బఫర్‌గోడౌన్‌లో బియ్యం అవకతవకలపై బందరు రూరల్ స్టేషన్‌లో నమోదైన కేసు విచారణ కొనసాగుతోందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. సోమవారం కంకిపాడులో ఈ కేసు గురించిన అంశాలను ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో నిందితుల ఆచూకి కోసం నోటీసులు ఇచ్చినా మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), తనయుడు కృష్ణమూర్తి (కిట్టులు) ఆదివారం హాజరుకాలేదని, మరోసారి విచారణకు హాజరు కావాల్సిందిగా త్వరలోనే నోటీసులు ఇస్తామని చెప్పారు. విచారణలో భాగంగా గోదాముల్లోని రికార్డులు, సిపియు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నేడు బెయిల్, క్వాష్ పిటీషన్లపై విచారణ

ఈ కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి (మిగతా 2లో)

వలసల జోరు

- మైలవరంలో వేడెక్కిన రాజకీయం
- వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు
- జోగిపై అసంతృప్తే కారణమా..?

టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం నియోజకవర్గంలో వైసిపికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. మైలవరం, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులతో పాటు కొంతమంది ముఖ్యనాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారు. తాజాగా సోమవారం మైలవరం, జి.కొండూరు మండలాలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు.

2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మైలవరంకు చెందిన జడ్పిటిసి స్వర్ణాల తిరుపతిరావు పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి కొంతకాలం వరకు ఆయనే నియోజకవర్గ బాధ్యతలను చూశారు. ఇటీవల కాలంలో మాజీ మంత్రి జోగి రమేష్‌ను నియోజకవర్గ సమన్వయకర్తగా జగన్ నియమించారు. సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన జోగి కూడా (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

ఓవర్ లోడ్..!

ట్రాక్టర్ యజమాని రైతువారి బాడుగలు తోలుకునే ట్రాక్టర్‌ను రవాణా శాఖ అధికారులు పన్ను చెల్లించలేదని కారణంతో అదే గ్రామ శివారులో ట్రాక్టర్‌ను నిలుపుదల చేశారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావాలని పన్ను చెల్లించి వాహనాన్ని తీసుకెళ్లాలని సదరు రవాణా శాఖ అధికారి ఆదేశించారు. దీంతో చేసేదేమీ లేక ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్ కు తీసుకువెళ్లాడు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ప్రతి వాహనం విధిగా పన్ను ప్రభుత్వానికి చెల్లించాల్సిందే... కానీ నిరంతరం భారీ వాహనాలు కంకర్, మెటల్‌తో అధిక లోడులతో వాహనాలు వెళుతుంటే వాటిని ఆపి ఎందుకు ఇంత లోడ్ వేస్తున్నారని ప్రశ్నించకుండా వాటిపై చర్యలు తీసుకోకుండా ఒక సామాన్యుడిని గ్రామ స్థాయిలో బాడుగలు తోలుకునే రైతు వారి ట్రాక్టర్ల యజమానులపై రవాణా శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది.

నెలనెలా మామూళ్లు..!

అంతేకాదు వివిధ సంస్థలకు చెందిన లారీ యజమానులంతా ఒక సిండికేట్‌గా ఏర్పడి తమ వాహనాలను అధికారులు ఆపకుండా నెలవారి మామూళ్లు ఇస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. వాహన తనిఖీలకు ఆర్‌టిఎ అధికారులు ఫీల్డ్‌కు వస్తున్నారు అనే సమాచారం ముందుగానే యజమానులకు తెలుస్తుంది. దీంతో తమ లారీలు రోడ్డుపైకి రాకుండా యజమానులు జాగ్రత్త పడుతున్నారు. సాదాసీదా సామాన్య లారీ యజమానులు తనిఖీల్లో పట్టుపడితే పరిమితి మించి రెండు టన్నులు ఎక్కువగా ఉన్న వాహనంలో ఉన్న మిగిలిన బరువుకు కూడా కేసులు నమోదు చేసి చలానాలు విధిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన ఓ సామాన్య లారీ యజమాని బూడిద లోడుతో మైలవరం మండలం వెల్వడం గ్రామం వద్ద తనిఖీల్లో పట్టుబడి నాలుగు టన్నులు అధికంగా ఉండటంతో వాహనంలో ఉన్న మొత్తం లోడ్‌కు జరిమానా విధించారని సమాచారం. రూ.40 వేలకు పైగా చలానా విధించడంతో యజమాని తీవ్ర మనోవేదనకు గురైనట్లు సమాచారం.

ఇబ్రహీంపట్నం, జి కొండూరు, మైలవరం, నూజివీడు పలు ప్రాంతాల పోలీస్ స్టేషన్ల మీదుగా భారీ మెటల్ లారీలు ప్రమాదభరితంగా వెళ్తున్నాయి. రోడ్లపై గుంతలు ఉన్న ప్రదేశంలో ఒక్క రాయి జారినా పాదాచారులపై, ద్విచక్ర వాహనదారులపై పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు కూడా ముందుగానే ఇటువంటి వాహనదారులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం లేదు.

85 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: సుపరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) ద్వారా వచ్చిన అర్జీల పరిష్కార నాణ్యతపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి పాల్గొన్నారు. తొలుత పీజీఆర్‌ఎస్ కార్యక్రమానికి సంబంధించి రిసెప్షన్, సమాచార కౌంటర్‌తో పాటు రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, ఆధార్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసివివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 అర్జీలను స్వీకరించారు. జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్‌ఎస్ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్మీ కంపోస్ట్ అమ్మకపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం ద్వారా తయారుచేసిన వర్మి కంపోస్టు విక్రయాలను పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా కిలో వర్మి కంపోస్ట్ ప్యాకెట్ రూ. 20కు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అరకిలో, కిలో, రెండు కిలోల ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మొక్క వేగంగా, ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వర్మీ కంపోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో డిప్యూటీ సిఎం పర్యటన

అవుతున్న స్వచ్ఛమైన తాగునీటి నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కలెక్టర్ డీ.కే. బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో పేర్నికి మళ్లీ నోటీసులు

జయసుధ మచిలీపట్నం తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ముందస్తు బెయిల్‌కు పిటీషన్ దాఖలు చేశారు. పిపి కౌంటర్ దాఖలు చేయడానికి రెండు సార్లు వాయిదా కోరారు. సోమవారం ఈ కేసు విచారణకు రానుంది. మరో నిందితుడు బఫర్ గోడౌన్ మేనేజర్ మానసతేజ హైకోర్టులో శనివారం క్వాష్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం బెంచి మీదకు వచ్చింది.

26 నుంచి 'సంజా' ఉత్సవం

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే "సంజా" ఉత్సవం కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం అధికారులు, సిబ్బందితో కమిషనర్ సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే "సంజా" ఉత్సవం కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ నేతృత్వంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాల్సి ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయన్నారు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు (ఐదు రోజులు) నగరంలోని పంటకాలువ రోడ్డులోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్‌ప్లే, ఫుడ్‌కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.

కుంచనపల్లి అరవింద హైస్కూల్ ఎదురుగా ఉన్న టిఫిన్ హోటల్ కూల్చివేయడంతో లబోదిబోమంటున్న చిరు వ్యాపారి శ్రీదేవి

నోటీసులు లేకుండా కూల్చివేతలు

- కుంచనపల్లిలో బాధితుల ఆవేదన
- పంట కాలువ ఒడ్డున టిఫిన్ హోటల్ కూల్చివేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆక్రమణలు తొలగింపు పేరుతో ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హై స్కూల్ ఎదురుగా పంట కాలవ ఒడ్డున ఉన్న టిఫిన్ బడ్డీలను, బార్బర్‌షాపును, వెంకటేశ్వరస్వామి దేవస్థానం వెనుక ఉన్న రేకుల షెడ్డును తాడేపల్లి మున్సిపల్ అధికారులు సోమవారం ఉదయం కూల్చివేశారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఉదయాన్నే వచ్చి కూల్చివేశారని బాధితులు వాపోతున్నారు. జీవనోపాధి కోసం టిఫిన్ బండి పెట్టుకుని పొట్ట పోసుకుంటున్న అంటూ టిఫిన్ హోటల్ చిరు వ్యాపారి శ్రీదేవి లబోదిబోమంటున్నారు. గత ఐదు సంవత్సరాలుగా కుటుంబాన్ని పోషించు కునేందుకు జీవనోపాధిగా ఎంచుకున్న చిరు హోటలను అధికారులు కూల్చడం అన్యాయమని, అనుమతులు లేకుండా జాతీయ రహదారి పక్కన, గ్రామంలోను అనేక కట్టడాలు నిర్మించిన పట్టించుకోని అధికారులు చిరు వ్యాపారులపై ప్రతాపం చూపారు అంటూ పలువురు స్థానికులు వాపోతున్నారు. అనుమతులు లేకుండా అడ్డగోలుగా నిర్మించిన అనేక కట్టడాలు కళ్లెదురుగా ఉన్న పదిమందికి టిఫిన్ పెట్టే హోటల్ మాత్రమే కనబడిందా అంటూ వ్యాపారులు వాపోతున్నారు. ఏ రోజుకు ఆరోజు టిఫిన్ బండి పై వచ్చే ఆదాయంతో గత ఐదు ఆరు సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న శ్రీదేవి అనే మహిళ హోటల్ కూల్చడం, టిఫిన్ బండిని తొలగించమనడం అన్యాయమని స్థానికులు కూడా వాపోతున్నారు.

వలసల జోరు

కొంతకాలం నాయకులకు అందుబాటులో లేకపోవడంతో స్తబ్దత నెలకొంది. చుక్కాని లేని నావల నియోజకవర్గంలో వైసిపి పరిస్థితి తయారైంది. ఇటీవల నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని జోగి రమేష్ మైలవరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కాలేదు.

జోగిని వ్యతిరేకిస్తున్న నాయకులు

మాజీ మంత్రి జోగి రమేష్‌ను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడంతో ఆ పార్టీలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. మంత్రిగా ఉన్న సమయంలో జోగి రమేష్ ఏ నాయకుడికి, కార్యకర్తకు ఉపయోగపడలేదని, నియోజవర్గానికి ఏమీ చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో మైలవరం సమన్వయకర్తగా జోగిని ప్రకటించినప్పటి నుంచి కొంతమంది అసంతృప్తిగానే ఉన్నారు.

వసంతకు సన్నిహితులే...

టిడిపిలోకి వారందరూ గతంలో మైలవరం వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన వసంత కృష్ణప్రసాద్‌కు సన్నిహితులే కావడం గమనార్హం. వైసిపి నుంచి గెలిచిన ఆయన 2024లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆయన గెలుపునకు వైసిపి నాయకులు కూడా సహకరించినట్లు ప్రచారం సాగింది. వసంత కూడా టిడిపిలోని వారికి కాకుండా వైసిపిలోని వారికే ఎక్కువ పనులు చేస్తున్నారని, టిడిపి నుంచి గెలిచినా వైసిపి ఎమ్మెల్యేగానే వ్యవహరిస్తున్నారని పలువురు టిడిని నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

టిడిపిలో అసంతృప్తి

వైసిపి నుంచి టిడిపిలోకొచ్చి గెలిచిన వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే టిడిపిలోని ఒక వర్గాన్ని అణగ తొక్కుతున్నారని, వైసిపి వాళ్లకే ప్రాధాన్యత కల్పిస్తున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు. వైసిపి నుంచి టిడిపిలోకి మరికొందరు త్వరలో చేరనుండటంతో టిడిపిలో ఉన్న నాయకులు తమ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

వసంత వర్సెస్ జోగి

ఒకప్పుడు మైలవరం నియోజకవర్గంలో దేవినేని ఉమా వర్సెస్ వసంత కృష్ణప్రసాద్ అని ప్రచారం సాగేది. ప్రస్తుతం జోగి వర్సెస్ వసంత మధ్య చర్చ జరుగుతుంది. గతంలో వీరిద్దరూ వైసీపీలో ఉన్నవారే. జోగి రమేష్ మంత్రిగా పని చేసిన సమయంలో 2024 ఎన్నికల్లో మైలవరం నుంచి పోటీ చేయాలని పావులు కదిపారు. దీంతో ఎమ్మెల్యేగా ఉన్న వసంత తన నియోజకవర్గంలో జోగి జోక్యం చేసుకుంటున్నాడని వైసిపి అధిష్ఠానానికి పలుసార్లు జోగి రమేష్‌పై ఫిర్యాదులు చేశాడు. అధిష్ఠానం పట్టించుకోకపోవడంతో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. దీంతో వసంత 2024 ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసి గెలుపొందారు. అది నుంచి మైలవరం నియోజకవర్గం అన్ని పార్టీలు ఓసి అభ్యర్థుల్ని నిలబెడుతున్నాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోజోగి రమేష్‌ను మైలవరం నుంచి పోటీ చేయించాలని సూచించినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. జోగి రమేష్ పెడన నుంచి పోటీ చేసి గెలిచారు. రెండు పర్యాయాలు జగన్ బీసీ అభ్యర్థుల్ని మైలవరం నుంచి వైసిపి తరపున నిలబెట్టినా గెలవలేదు. ఏ పార్టీ నుంచి అయినా ఓసి అభ్యర్థులే మైలవరం నుంచి విజయం సాధిస్తున్నారు. అన్ని గ్రామాల్లో ఓసీ నాయకులే అధికంగా ఉండటంతో వారి ప్రభావం అధికంగా ఉంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

టిడిపిలో చేరిన నేతలు

ప్రజాశక్తి-మైలవరం, రెడ్డిగూడెం: మైలవరం మండలం చంద్రాల గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధర్‌రావు, జి కొండూరు మండలం హవేలీ ముత్యాలంపాడు గ్రామ సర్పంచ్ కాజా సంధ్యారాణి, మాజీ జడ్పిటిసి సభ్యులు కాజా బ్రహ్మయ్య, సున్నంపాడు సర్పంచి దేశం సుధాకర్ రెడ్డి, మునగపాడు సర్పంచి పగడాల వెంకటేశ్వరరావు, చెరువు మాధవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు చుండూరు విష్ణువర్ధన్‌రావు, కందులపాడు ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచి గార్లపాటి రమాదేవి, గార్లపాటి వెంకటరావుతో పాటు మరో ఎనిమిది మంది, రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి నూనె అప్పిరెడ్డి ఆయన అనుచరులు టిడిపిలో చేరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు-అవనిగడ్డ
OS.No.165/2022

పిటీషన్:
1.ముప్పవరపు జ్యోతి
2.ముప్పవరపు సత్యసాక్షి ...వాదులు
మరియు
1.ముప్పవరపు ధనభాగ్యం
2.ముప్పవరపు డేవిడ్ సాల్మన్ రాజు
3.వలపర్ల గ్రేస్ డెబొర
4.పల్లికొండ గ్రేస్‌మెర్సీ భర్త.కోటేశ్వర రావు, రెసిడెన్సీ. భాష్యం పాఠశాల వద్ద, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
నోటీసు

పై నెంబరు దావాలో నాల్గవ ప్రతివాది అయిన మీకు, వాదులు శ్రీకోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొనుచున్నందున, శ్రీకోర్టువారి ఉత్తర్వులననుసరించి ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు అమలు చేయటమైనది. కావున మీరు ది.31-12-2024 ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టునందు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి దావాపై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలియపరచవలయును. లేనిచో శ్రీ కోర్టువారు దావాను మీపరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ననుసరించి)
అవనిగడ్డ,
ది.23-12-2024
Perla Rama Chandra Rao, M.Com., B.L
Advocate, Avanigadda.

గౌరవ మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్, జడ్జి కుటుంబ న్యాయస్థానం, 4 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, ఖమ్మం
MVOP. No. 271/2024

Between:
బొమ్మి వెంకటరెడ్డి .... వాది
మరియు
వేముల కేశవులు మరియు ఇతరులు
.... ప్రతివాదులు

To,
R1. వేముల కేశవులు, తండ్రి: సంగం నాయుడు, వయసు: మేజర్, వృత్తి: లారీ డ్రైవర్ No. AP. 16 TG 1881, నివాసం: ఇంటి నెంబర్: 6-1-11, రామాలయం వీధి, పడమటలంక, విజయవాడ పట్టణం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R2. ఖత్రేవల్ హరికృష్ణ, తండ్రి: ఖత్రేవల్, వయసు: మేజర్, వృత్తి: లారీ ఓనర్ No. AP. 16 TG 1881, నివాసం: ఇంటి నెంబర్: 6-1-11, రామాలయం వీధి, పడమటలంక, విజయవాడ పట్టణం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

పైన సూచించిన దావా నందు మీరు ప్రతివాది నంబరు 1 & 2 గా ఉన్నారు. ఇట్టి కేసులో మీకు పలుమార్లు గౌరవ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికిని మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిరస్కరించి నందున గౌరవ కోర్ట్ వారి అనుమతితో ఈ ప్రకటన ఇవ్వడమైనది. ఇట్టి కేసు మీ హాజరు నిమిత్తం ది. 21-01-2025 న పైన తెలిపిన కోర్ట్ నందు కలదు. కావున మీరు ది. 21-01-2025 న ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా కానీ లేదా మీ న్యాయవాది ద్వారా కానీ గౌరవ కోర్ట్ ముందు హాజరై మీ అభ్యంతరములు తెలియజేగలరు లేనియెడల కేసు మీ పరోక్షంలో నిర్ణయించబడును.
(కోర్ట్ వారి అనుమతితో)

ఇట్లు,
ఏడుమాతల శ్రీనివాసరావు,
ఏడుమాతల అనురాధ,
న్యాయవాదులు, ఖమ్మం పట్టణం,
సెల్ నంబర్ 9849039167

'మీకోసం' అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు : జెసి

జెసికి వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం, కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేసే పారదర్శకత సమర్థవంతమైన జవాబుదారీ పరిపాలన అందించడం ముఖ్య ఉద్దేశంతో ఈనెల 19 నుంచి 25 వరకు ప్రశాసన్ గావ్ సప్తహ్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అమలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో మీకోసం లో డిఆర్‌ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మెప్మా పీడీ పి. సాయిబాబు, సివిల్ సప్లై డిఎం పద్మాదేవి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పరిష్కరించిన, ప్రజల సమస్యలకు సంబంధించి సక్సెస్ స్టోరీస్ ఈనెల 25 లోగా సమర్పించాలన్నారు. డిఆర్‌ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) చాలా ఎఫెక్టివ్ గా నిర్వహిస్తున్నట్లు, అదే మాదిరిగా మండల స్థాయిలో నిర్వహించాలని మండల తాసిల్దార్లకు విసీ ద్వారా సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె రామారావు,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఆర్ .వెంకట్రావ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.రమేష్, డీఎస్‌ఓ వి పార్వతి పాల్గొన్నారు.

బోర్లు, డీజిల్ ఇంజన్లు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి

బుడమేరు,కృష్ణానది పరీవాహక ప్రాంతంలో బోర్లు, డీజిల్ ఇంజన్లు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతి పత్రం అందజేశారు. గత అక్టోబర్ నెలలో వచ్చిన వరదల వలన కష్ణానది కరకట్ట లోపల, బుడమేరు ప్రాంతంలో మొత్తం మునిగిపోయి జనజీవనం స్తంభించిపోయిందని వీటితోపాటు వ్యవసాయ అవసరమైన బోర్లు, డీజిల్ ఇంజన్లు నీటిలో మునిగి మొత్తం పాడైపోయినవని, వాటిని మరమ్మత్తులు చేయించుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆయా సంఘాల నాయకులు టి.వి. లక్ష్మణస్వామి, పి.రంగరావు, గౌరి శెట్టి.నాగేశ్వరావు, కె.శివ నాగేంద్ర, శీలం.నారాయణరావు, సి హెచ్.శ్రీహరి, సిఐటియు నాయకులు ఎం డి కరిముల్ల, సి హెచ్.జయరావు లు ఉన్నారు.

చీరలు అందిస్తున్న వెంకయ్య

వృద్ధులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : జీవితంలో మనం ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, ఎంతమంది పేదలకు సహాయం చేశామనేది ముఖ్యమని ప్రముఖ లాయర్ టి. వెంకయ్య అన్నారు. సోమవారం రామ్ నగర్ లోని అపార్ట్మెంట్లో వందిమంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం సంపాదించిన దాంట్లో కొంత పేదవారికి ఇవ్వడం ద్వారా ఎంతో ఆత్మ సంతప్తిని పొందవచ్చు అన్నారు. సహాయం చేయమని క్రీస్తు చెప్పారని, అదే మార్గంలో తాను 22 సంవత్సరాల నుంచి పేద వద్ధులకు హితోదికంగా సహాయం చేసి ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఒలేటి శాంతి కుమార్, జన్ను నారాయణ,బి. కోటేశ్వరావు, వెంకయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి రైతు సాయం వెలకట్టలేనిది

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆరుగాలం కష్టపడి పంటలు పండించి సమాజానికి అన్నంపెడుతున్న రైతు సాయం వెలకట్టలేనిదని వ్యవసాయ శాఖ గన్నవరం అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ కుమార్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు రైతులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆరు గాలం కష్ట పడి శమటోడ్చి వ్యవసాయం చేస్తూ సమాజానికి అన్నం పెడుతున్న రైతు లను సత్కరించడం ఎంతో సంతోషకరమన్నారు. లయన్స్ జిల్లా క్యాబినెట్ అదనపు కార్యదర్శి ఆర్. సుధాకర్, ఎన్ రాంబాబు, ట్రెజరర్ ప్రసాద్, ప్రతినిధులు బాలకోటి, రాము, కుటుంబరాజు, రామస త్యకిషోర్, కష్ణప్రసాద్, ఎంకె బాబు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఏజీఅండ్ ఎస్ జి ఎస్ కళాశాల వక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విశ్వనాథ్, ప్రత్యేక అధికారి స త్యనారాయణ తదితరులు పాల్గొని వ్యవసాయం, రైతులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహ కల్పించారు.

ఉయ్యూరులో రైతులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి-చల్లపల్లి : అహర్నిశలు శ్రమించి తాను పండించిన పంట ద్వారా అందరి కడుపు నింపే అన్నదాతను ఆదరించి, గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ బి సురేష్ అన్నారు. మండల పరిధి లక్ష్మీపురం శివారు రామానగరంలోని రామానగరం శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగారైతులు అద్దంకిరామాంజనేయులు, గువ్వాబత్తిన బాలకష్ణ, గరికపాటి శ్రీనివాసారావులను పూల మాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీ కష్ణ, రీజనల్ ఇన్చార్జి రాజేష్ బాబు ప్రిన్సిపాల్ డి.సురేష్‌లు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

కంకిపాడు మండలంల కోలవెన్నులో అర్జీలు అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కంకిపాడు : మండల పరిధిలోని కోలవెన్నెల్లో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో కోలవెన్ను శివారు క్రిస్టియన్ పేట సమస్యల గురించి కంకిపాడు మండల డిప్యూటీ తాసిల్దార్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో రెండు సంవత్సరాలుగా జగనన్న కాలనీ పేరుతో 56 మంది లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. సరిహద్దులకు ప్లాట్స్ నెంబర్స్ వేశారుగానీ ఇతర ఏ మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. అలాగే గ్రామంలో శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కంకిపాడు సిపిఎం మండల కార్యదర్శి టి నరేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు జాన్ మోజేష్, రవి, పార్టీ నాయకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం గ్రామంలో రెవిన్యూ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని రైతులు, ప్రజలు వారి భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు అర్జీలను సమర్పించారు. తాసిల్దార్ లోకరాజు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం ఖచ్చితంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ పి. శివకుమార్, వీఆర్వోలు మల్లికార్జున రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండలంలో...

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడివాడ పట్టణం బాబూజీ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ఏ రాజ్యాంగం ప్రకారం అమిత్ షా హెూమ్ మినిస్టర్ గా ఉన్నాడో కూడా మర్చిపోయి అంబేద్కర్‌ను ఎగతాళి చేసినట్టు మాట్లాడిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలన్నారు. అలాగే ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కెవిపిఎస్ నాయకులు బొంతు వెంకటేశ్వరరావు. సింగవరపు రాంబాబు, ఏసు పోగు యేసయ్య, వైసిపి నాయకులు మెండా చంద్రపాల్ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేపాని కొండ, మోదిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆయన ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతూ సంక్రాంతి నాటికి ప్రధాన రహదారుల మరమ్మతులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశిస్తే ఇప్పటివరకు పనులు మొదలు పెట్టకపోవడం పట్ల ఆర్ అండ్ బి అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోడూరు అవనిగడ్డ రోడ్డు రెండు రోజుల్లో పనులు మొదలుపెట్టి ఇస్తామని నెల రోజుల నుంచి కాలం గడపటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బిల్లులు ఇస్తే మొదలు పెడతామని కాంట్రాక్టర్లు చెప్పడం సరికాదన్నారు. పెట్టుబడి పెట్టి పనిచేయలేనివారు ఎందుకు కాంట్రాక్ట్ తీసుకున్నారని ప్రశ్నించారు తక్షణమే పనులు మొదలుపెట్టించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

క్రీడా పోటీల్లో శేషాద్రిరావు ఇంజనీరింగ్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ వారు నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీలలో ఈ నెల 21, 22 తారీఖులలో కల్లం హరనాథరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గుంటూరులో జరిగిన మహిళల వాలీబాల్ పోటీలలో శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానం సాధించింది. ఈ ట్రోఫీ గత మూడు సంవత్సరాలుగా ఈ కళాశాలకి చెందిన క్రీడాకారులు సాధించారు. ఈ టీములో క్రీడాకారిణిలు అయిన కె.అనిత, నాల్గవ సంవత్సరం (ఐ.ఓ.టి) జె.శ్రీవాణి, మూడవ సంవత్సరపు (కంప్యూటర్ సైన్స్) విద్యార్థినులు జె.ఎన్.టి.యు.,కాకినాడ యూనివర్సిటి టీముకు ఎంపికయ్యి జెపియార్ యూనివర్సిటీ చెన్నయ్ లో జనవరి 7 నుండి 11 వరకు జరుగు దక్షిణ భారత అంతర విశ్వ విద్యాలయ పోటీలలో పాల్గొంటారు. అంతేకాకుండా ఆర్.కె. ఇంజనీరింగ్ కళాశాల కేతనకొండ లో జరిగిన అంతర కళాశాలల పురుషుల ఖో ఖో విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఈ టీము క్రీడాకారులు అయిన టీ.వేంకటేశ్వర రావు, ఎస్.కె.అబ్బాస్, యు.వెంకటేష్‌లు యూనివర్సిటీ టీముకి ఎంపికయ్యి ఈనెల 27 నుండి 30 వరకు సెంట్రల్ యూనివర్శిటీ తమిళనాడులో జరుగు అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.కరుణ కుమార్ తెలిపారు. 2024-25 అకడమిక్ ఇయర్‌లోతమ కళాశాల విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఎం.శివశంకర్, వెంకటేష్, పూజితలను కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. కోదండ రామారావు, అధ్యాపకేతర బందం అభినందించారు.

గోల్డెన్ బడ్స్ స్కూల్లో పింక్ డే సంబరాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సిఎం రోడ్డు గోల్డెన్ బడ్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో సోమవారం పింక్ డే నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పింక్ డ్రస్సు వేసుకొని ఉత్సాహంగా ఆట పాటలతో పింక్ డే సంబంధించిన అభినయ గీతాలు, యాక్షన్ పాటలతో సంతోషంగా ఆనందించారు. స్కూల్ మొత్తం పింక్ మెటీరియల్‌తో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ డాక్టరు పగిడిపల్లి మణి ఆనంద్, డీన్స్ పగిడిపల్లిరత్న వినోద్, దీప జాన్సీ, లక్ష్మి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఎంతో అభినందించారు.

గేమ్స్‌మీట్‌లో 'శ్రీవాహిణి' విజయం

ప్రజాశక్తి - తిరువూరు : విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 21 రెండు రోజులు పాటు జరిగిన అంతర పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ రీజినల్ స్థాయి పోటీల్లో తిరువూరు శ్రీ వాహిణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారు. కబడ్డీ క్రీడలో ద్వితీయ స్థానంలో నిలిచారని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ వై.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్ర బాబు, చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రెటరీ ఊటుకూరు సుబ్రమణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సోమవారం రక్తదాన శిబిరం జరిగింది. ఎందరో అత్యవసర పరిస్థితుల్లో సమయానికి రక్తం అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఈ రక్తదాన శిబిరం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొందరినైనా సమయానికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడొచ్చని కళాశాలచైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. తన కళాశాల విద్యార్థులు రక్తం దానం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు, ఎన్ఎస్ఎస్ అధికారి కాళీ కృష్ణ పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - కంచికచర్ల : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌ను తక్షణం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిసిసి అధ్యక్షుడు బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు. పిసిసి పిలుపు మేరకు అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెసా ఆధ్వర్యంలో సోమవారం కంచికచర్లలో నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 17న రాజ్యసభలో మాట్లాడుతూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందున కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ దేశ ప్రజలకు ఈ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందా వజ్రయ్య, మండల అధ్యక్షుడు కొఠారు రవిబాబు, నాయకులు సూదుల పూర్ణ, నారిశెట్టి శ్రీను, తోట గోపాలరావు, చంద్రరావు, పెసలమల్లి శ్యాం, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

సందడిగా కృష్ణా తరంగ్ బహుమతి ప్రదానోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా తరంగ్ 2024 పేరుతో కె.బి.ఎన్.కళాశాలలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగిన యూనివర్శిటీ స్థాయి యువజనోత్సవాల్లో కెబిఎన్ కళాశాల నుంచి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం సోమవారం కళాశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా యూనివర్శిటీ జట్టును వర్శిటీ రెక్టార్ ఆచార్య మండవ బసవేశ్వరరావు మాట్లాడుతూ తమ యూనివర్శిటీ ఏటా క్రమం తప్పకుండా యువజనోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులను వివిధ కళారంగాల్లో ప్రోత్సహిస్తోందన్నారు. అపజయాల్ని సోపానాలుగా చేసుకుని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో జరగబోయే యువజనోత్సవాలను కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పోటీలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంచాలన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మానసిక శక్తులు పెరుగుతాయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకష్ణ సమావేశంలో పాల్గొన్నారు.

బహుమతులు పొందిన వారితో కెబిఎన్ కళాశాల యాజమాన్యం

బహుమతులు పొందిన విభాగాలు : స్కిట్ (ప్రథమ బహుమతి), మైమ్ (ద్వితీయ బహుమతి), మిమిక్రీ (ప్రథమ బహుమతి), క్లే మోడలింగ్ (ప్రథమ బహుమతి), పోస్టర్ మేకింగ్ (ద్వితీయ బహుమతి), స్పాట్ ఫొటోగ్రఫీ (ప్రథమ బహుమతి), ఇన్ స్టాలేషన్ (ప్రథమ బహుమతి), కొలేజ్ (ద్వితీయ బహుమతి), కార్టూనింగ్ (తతీయ బహుమతి), మెహెంది (ప్రథమ బహుమతి), ఆన్ స్పాట్ పెయింటింగ్ (ప్రథమ బహుమతి) పొందారు.

సేవతో నిజమైన సంతృప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తమకు కలిగినంతలోనే సమాజానికి సాధ్యమైనంత సేవ చేయడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య అన్నారు. సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్శిటీ ఆఫ్ అమెరికా నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న గోళ్ళ బాబా విజయ్ కుమార్, మాడుగుల వరప్రసాద్ అభినందన సభ సోమవారం కొత్తపేటలోని కె.బి.ఎన్ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ విజయ్ కుమార్, వరప్రసాద్ వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలు అందుకోవడంతో పాటు విద్యారంగంలోనూ సేవ చేయడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య మాట్లాడుతూ హిందూ హైస్కూల్స్ కమిటీ ట్రెజరర్‌గా విజయ్ కుమార్, చిట్టూరి హైస్కూల్ ట్రెజరర్‌గా మాడుగుల వరప్రసాద్ తమ సంస్థల సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. కె.బి.ఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కమిటీ సభ్యులు డాక్టరేట్ పొందడం విద్యాసంస్థల చరిత్రలో అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నం రామకృష్ణారావు, చిట్టూరి హైస్కూల్ అధ్యక్షులు చిట్టూరి ఆనంద్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి అమర్ సుధీర్, ఎం ఎస్ ఆర్ స్కూల్ కార్యదర్శి గోనుగుంట్ల రామారావు, మద్ది సుబ్బారావు, కెబిఎన్ కళాశాల అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - భవానీపురం : పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ సోమవారం శంకుస్థాపన చేశారు. విజయవాడ గొల్లపూడి పంచాయతీ పరిధిలోని చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ దిగువ పడమర నుండి సాయి అమరావతి హైట్స్ అపార్ట్‌మెంట్ వరకు ఎంపిపి జిపి జిఎఫ్ రూ.45 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం కొరకు మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, జడ్పిటిసి కాకర్లమూడి సువర్ణ రాజు, ఎంపిపి చెన్ను ప్రసన్నకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్ ప్రెసిడెంట్ వాండ్రాసి సూర్యప్రకాశరావు, సెక్రటరీ ఇమ్మంది ఉమా శంకర్, విగ్నేష్ హైట్స్ ప్రెసిడెంట్ అయ్యల సోమయాజులు , సెక్రటరీ తాత లక్ష్మీనారాయణరావు, అస్త్ర అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ యేమినేని వెంకట రమణ, సెక్రటరీ బోలిశెట్టి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు. అపార్ట్మెంట్ సభ్యులందరూ తమకు మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. తామంతా బోరు పంపుల్లో నీరు తాగుతున్నామని, ఆ నీరు సరిపడక అనారోగ్యంతో బాధపడుతున్నామని ఆయనకు వివరించారు. పది రోజుల్లో దీనికి పరిష్కారం చూపుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాండ్రాసి సూర్య ప్రకాశరావు ఎంఎల్ఎను సత్కరించారు.

శంకుస్థాపనలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, స్థానికులు

శ్రీ విద్యాంజలి హైస్కూల్లో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రఖ్యాత గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీవిద్యాంజలి హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు పి.సుధీర్ కుమార్, కఠారి జ్యోత్స్నలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలు, ప్రాజెక్ట్ వర్క్‌లలో పోటీలు నిర్వహించిన విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాథ్స్ మాస్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రలో కొన్ని ముఖ్య సంఘటనలు గురించి వివరించారు. కఠారి జ్యోత్స్న మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్యం సంపాదించిన వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాంజలి విద్యార్థులు, టీచర్లు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

28, 29 తేదీల్లో తిరుచ్చిలో నాస్తిక, హేతువాద సంఘాల సమ్మేళనం

విజయవాడ : అఖిల భారత నాస్తిక హేతువాద సంఘాల సమాఖ్య (ఫిరా) 13వ జాతీయ సమ్మేళనం ఈ నెల 28,29లలో తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలోని పెరియార్ సెంటినరీ భవనంలో జరగనున్నాయనిప్రముఖ నాస్తికులు మోతుకూరి అరుణ కుమార్ పేర్కొన్నారు. 12వ ప్రపంచ నాస్తిక మహాసభలు జనవరి 4,5లలో విజయవాడ నాస్తిక కేంద్రంలో జరుగనున్నాయని తెలిపారు. పెరియార్ రామస్వామి వారసులు వీరమణి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిదులు పాల్గొంటారని అరుణ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

తవ్విన వదిలేసిన గొయ్యి ఇదే...

తవ్వారు.. పూడ్చడం మరిచారు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పైపులైను లీకేజీ కోసం గొయ్యి తవ్వి పూడ్చకుండా వదిలేయటంతో వృద్ధులు, పాఠశాలలకు వెళ్లు పిల్లలు అందులో పడిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే పశ్చిమ నియోజకవర్గంలోని 43వ డివిజన్ ఊర్మిళాసుబ్బారావు నగర్ మద్దిరాల పోలిరెడ్డి రోడ్‌లో వారం రోజులుగా తాగునీరు లీకేజీ అవుతుండటంతో మంచినీటి విభాగం అధికారులు గొయ్యి తవ్వి, వదిలేశారు. దీంతో ఆ గొయ్యి తవ్వి వదిలేయడంతో వృద్ధులు, పిల్లలు ఆ గోతిలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా మంచినీటి పైపులైన్ లీకేజీని నివారించి గోతులు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

కంప్యూటర్ కోర్సు నూతన బ్యాచ్‌లు ప్రారంభం

విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లో కోర్సులకు నూతన బ్యాచ్లు ఈ నెలాఖరునుండి ప్రారంభం అవుతున్నాయని కంప్యూటర్ ఇన్చార్జి టి.క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఎస్.ఆఫీస్, అడ్వాన్స్ డి.టి.పి విత్ కొరల్ డ్రా, సి. ల్యాంగ్వేజ్, ట్యాలీలలో నూతన బ్యాచ్‌లు ప్రారంభం అవుతాయని తెలిపారు. నాణ్యమైన, ఎంతో అనుభవం కలిగిన ఫ్యాకల్టీతో గత 9 సంవత్సరాల నుండి కంప్యూటర్ శిక్షణ ఇవ్వబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆశక్తి ఉన్నవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్చేసి బ్యాచ్ టైమింగ్స్, ఇతర వివరాలను తెలుసుకోగలరు. ఫోన్ నెంబర్లు 9014541958, 9490098042. విజయవాడ రాఘవయ్య పార్కు ఎదురుగా ఆకులవారి వీధి (కృష్ణ స్వీట్స్ పక్కసందు)లో ఉన్న ఎం.బి. విజ్ఞాన కేంద్రం ఆఫీసులో నేరుగా వచ్చి వివరాలు తెలపాలని కోరారు.

29న రాష్ట్ర కార్యవర్గ సమావేశం

విజయవాడ : ఈ నెల 29న ఐఎస్ఎ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ డాక్టర్ మాదన్మోహన్రెడ్డి తెలిపినట్లు ఐఎస్ఎ రాష్ట్ర అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ విలేకరులకు చెప్పారు. 2025లో నిర్వహించే సౌత్ జోన్ కాన్ఫరెన్స్ గురించి చర్చించనున్నట్లు తెలిపారు. ఐఎస్ఎ సిటీ బ్రాంచ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్స్ డాక్టర్ చక్రరావు డాక్టర్ భీమేశ్వర్ డాక్టర్ కామేశ్వరరావు డాక్టర్ కుచేలాబాబు డాక్టర్ కిరణ్ డ్ర ప్రశాంతి రాష్ట్ర ఇసి మెంబెర్స్ హాజరౌతున్నట్లు డాక్టర్ తారక ప్రసాద్ తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్దార్థ పబ్లిక్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె.జి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని యేసుక్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని తెలిపే చక్కని నృత్య నాటకాన్ని ప్రదర్శించారు. క్రీస్తు గేయాలను, జింగల్ బెల్ గీతాన్ని ఆలపించి నృత్యాలు చేసి ఎంతగానో అలరించారు. విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలో ఎంతగానో ఆకట్టుకున్నారు.

శిథిలావస్థలో వంతెనలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కాజ్ వే వంతెనలు శిధిలావస్థకు చేరాయి. కేసరపల్లి నుంచి సావరగూడెం వెళ్లే రోడ్డు మార్గంలో చీమలవాగు దాటిన తర్వాత నేల వంతెన ఉంది. వర్షాలు కురిసిన సమయంలో నీరు పైకి చేరుతుండటంతో రాక పోకలు నిలిచిపోతున్నాయి. అదేవిధంగా ముస్తా బాధ నుండి సూరంపల్లి రోడ్డు మార్గంలో లంబాడి బాట వాగుపై కాజ్‌వే ఉంది. ముస్తాబాద పెద చెరువు కలింగ పొంగినప్పుడు నీటి వాగులోకి ప్రవహిస్తుంది. వరదలు వచ్చినప్పుడు కాజ్ వే పైన నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో కాకపోకలు నిలిచిపోతు న్నాయి. సూరంపల్లి రామచంద్రాపురం గ్రామాల మధ్య పోలవరం అండర్ పాస్ ద్వారా నీరు వెంచర్ల వద్ద కాజ్ వే దాటి ముసాబాద పేద చెరువులోకి వస్తుంది. ఎన్నో సంవత్సరాల క్రితం కాజ్ వే నిర్మించారు. ఇవి శిధిలావస్థకు చేరాయి. వాటిని కొత్తగా నిర్మించాలి.ప్రతీ ఏడాది ఇవి నీట మునిగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని కాజ్ వేలు కొత్తగా నిర్మించాలని పలువురు కోరుతున్నారు. సావరగూడెం వద్ద ఉన్న కాజ్వేకు కొత్తగూడెం వద్ద నుంచి చీమలవాగు నీరు ప్రవహిస్తూ చిక్కవరం, బీబీగూడెం, పురుషోత్తపట్నం దాటి ఇక్కడకు వస్తుంది. ఈ కాజీవే దాటి గూడవల్లి వద్ద బుడమేరులోనికి చేరుతుంది. ముస్తాబాద లంబాడ బాట వాగుకు వచ్చే నీరు పక్కనే ఉన్న పెద చెరువు నీరు పేడ చెరువుకు చేరుతుంది. రామచంద్రాపురం వద్ద కాజ్వే పైకి వచ్చే నీరు మాదలవారిగూడెం నుంచి వచ్చి పోలవరం అండర్పాసేజ్ దాటి ఈ వాగులోకి ప్రవహిస్తుం ది. ఇలా నిరంతరం నీరు ప్రవహించి రైతుల పంట. భూములను సస్యశ్యామలం చేసే ఈ కాజ్వే లు ఆధు నికీకరించాలని రైతాంగం కోరుతున్నారు. ఈ కాజ్ వేలపై ఆర్అండ్ బి ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి వీటి ఎత్తు పెంచి రాక పోకలకు ఇబ్బందులు లేకుండా నిర్మించాలని రైతాంగం కోరుతున్నారు.

ఎత్తు పెంచి నిర్మించాలి : ఏసుదాసు,ముస్తాబాద

కాజ్ వేల ఆధునికీకరణ రైతులకు మేలు చేస్తుంది. ఇప్పటి వరకు ఎంత గానో ఉపయోగపడ్డాయి. అయితే ఇవి దశాబ్దాల క్రితం నిర్మించినవి. ముస్తాబాద లంబాడి బాట వాగుపై గతంలో తండ్రి, కూతురు కొట్టుకుపోయారు. వీటిని ఎత్తు పెంచి నిర్మించాలి. అప్పుడు రాకపోకలకు ఇబ్బం దులు ఉండవు.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు హర్షిత ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో దావాజీగూడెంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మద్దూరి హర్షిత జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు సునీత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ విజయవాడ కష్ణలంకలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రజత పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని అన్నారు. ఈ సందర్భంగా హర్షితకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు చెక్కిరాల చందు, విజయ కుమారి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు ఔ

తల్లిదండ్రులు పిల్లలతో గడపాలి : సిఐ

మాట్లాడుతున్న సీఐ బివి శివప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక వియస్ సెయింట్ జాన్స్ మాధ్య మికోన్నత పాఠశాలలో సోమ వారం గ్రాడ్యు యేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం సీఐ బి. వి. శివప్రసాద్ మాట్లా డుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు మరింత చేరువలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. సాధ్యమైనంత సమయం పిల్లలతో గడపగల్గితే వారికి చెడు ఆలోచనలు కలుగవనీ తద్వారా మంచి మార్గంలో పయనించగలరని తెలిపారు. అదే రీతిలో వ్యక్తిత్వం మనిషికి ఆభరణం లాంటిదన్నారు. మంచి వ్యక్తిత్వానికి మంచి నడవడిక ముఖ్యమని, కానీ ఆధునిక ప్రపంచంలో అందరూ మొబైల్ కు బానిసలుగా మారారనీ, పిల్లల యోగ క్షేమాలకన్న మిన్నగా మొబైల్ ను చూస్తున్నారనీ , మొబైల్ అవసరమే కానీ నిత్యవసరం కాదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్, సర్కిల్ ఇన్సపెక్టర్ శివప్రసాద్, సబ్ ఇన్సపెక్టర్ ఇ. శివప్రసాద్, ఇతర బ్రదర్స్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కెజి విద్యార్థులు చక్కటి హావభావాలను ప్రదర్శిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ రెవ. బ్రదర్. జిమ్మీ కురియోకోస్ , రెవ. బ్రదర్. భల్లాజోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్ కెజి తరగతుల కోఆర్డినేటర్ యేకాంబరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న సిఐ సత్యనారాయణ

ముగిసిన వార్షిక క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : వేలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయలో వార్షిక క్రీడోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి హనుమాన్ జంక్షన్ సిఐ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి బాలబాలికల వందమీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలను వీక్షించారు. విద్యాలయంలో జరిగిన ఇంటర్ హౌస్ కాంపిటీ షన్స్‌లో విజేతలైన విద్యార్థులందరికీ ట్రోఫీలను, ప్రమాణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. అంతేకాక సైబర్ సేఫ్టీని గురించి వివరిస్తూ మొబైల్స్‌కి దూరంగా ఉండాలని అన్నారు.. విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు ఆడుతూ ఉండటం వల్ల శారీరిక మానసిక దఢత్వం కలుగుతుందని, తద్వారా చదివినవి గుర్తుపెట్టుకోవడం సులువు అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే యువ కెరటాలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : యువతలో నిబడీకతమై ఉన్న సజనాత్మకత వెలికి తీసి, వారిలో విజ్ఞానం వినోదం కలిగించి స్ఫూర్తిని నింపే విధంగా యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. యువ కెరటాలు కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై విద్య శాఖ అధికారులతో పాటు ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. 2025 జనవరి 3, 4 తేదీలలో స్థానిక హిందూ కళాశాలలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించాలని, 3వ తేదీ పాఠశాలల విద్యార్థులకు, 4వ తేదీ కళాశాలల స్థాయి విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించాలన్నారు. కళాశాలల, పాఠశాలల విద్యార్థుల స్థాయిని బట్టి వ్యాసరచన వక్తత్వ పోటీలు, చిత్రలేఖనం, క్విజ్, బంద డాన్స్, బంద గేయాల పోటీలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు.పోలీసు శాఖ ద్వారా ఆయుధ ప్రదర్శన, ఇస్రో, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, విపత్తు నిర్వహణ, డ్రోన్స్, ఎన్ డి ఆర్ ఎఫ్/ఎస్ డి ఆర్ ఎఫ్, ఎం ఎస్ ఎం ఈ వంటి అంశాలలో అవగాహన, విజ్ఞానం కలిగించేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, ఈవెంట్ నిర్వహణకు గ్రౌండ్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. దూరంగా ఉన్న, రూరల్ పాఠశాలల విద్యార్థులకు బస్సులు ఏర్పాటుచేసి రవాణా సౌకర్యం కల్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ ఏర్పాట్లపై కమిటీ ఏర్పాటు చేయాలని డిఇఓకు సూచించారు. ఈవెంట్ సమన్వయకర్త ఆనంద్, ఏఎస్పి వి వి నాయుడు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందరు ఆర్డీవో కే స్వాతి, మెప్మ పిడి పీ సాయిబాబు, డిఇఓ పివిజె రామారావు పాల్గొన్నారు.

డిసి చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం రామరాజుపాలెం గ్రామంలో గూడూరు డిసి చైర్మన్గా ఎన్నికైన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామిని ని రామరాజుపాలెం టిడిపి నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, బొర్రా శ్రీను, పరసా శ్రీనివాస రావు, పేరే సాంబశివరావు,పేరుమని



వెంకన్న బాబు, గంజాల గోపి తదితరులు పాల్గొన్నారు.

పివి నరసింహారావుకు ఘన నివాళి

బందరులో నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు

పమిడిముక్కలలో..

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కూటమి నాయకులతో కలిసి సోమవారం స్థానిక మున్సిపల్ పార్క్ పక్కన పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఈనాడు భారతదేశం ఆర్థిక అభివద్ధి సాధించిందంటే ఆనాటి పీవీ నరసింహారావు భారత ప్రధానిగా తెచ్చిన ఆర్థిక సంస్కరణలే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ధన్వంతరి ఆచార్య, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి పివి ఫణి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద నిర్వహించారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం పివి చిత్రపటానికిపూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కోడూరు డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టిఎన్టియుసి నాయకులు చంద్ర వెంకటేశ్వరరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కర్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పివి నరసింహారావు దేశ ప్రధానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేదలకు సంక్షేమ ఫలాలను అందించిన మహోన్నత వ్యక్తి అని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణావత్తు భుజంగం నాయక్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని కూడేరులో పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భుజంగం నాయక్ మాట్లాడుతూ పార్లమెంటులో బిఆర్ అంబేద్కర్‌పై విమర్శలు అమిత్ షా చేయడం తగదని, రాజ్యాంగ నిర్మాతను అవమానంగా మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

రైస్ మిల్లులు తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, యాకమూరు, గండిగుంట పరిధిలో రైస్ మిల్లులను జిల్లాకలెక్టర్ డీకే బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా గోనెసంచుల నిల్వలు తెలుసుకుని, నా ణ్యత పరిశీ లించారు. సంచుల అందుబాటు తదితర అంశాలకు సంబంధించి సమస్యలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో హెలా షారోన్ బి ఎస్, మండల తహసీల్దార్ సురేష్ కుమార్ కలెక్టర్ తో ఉన్నారు.

గోనె సంచుల నాణ్యత పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

విజయవంతంగా చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సందర్భంగా ఏర్పాటుచేసిన గుంటుపల్లి గ్రామ పంచాయతీ వర్మీ కంపోస్ట్ అమ్మకపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం ద్వారా తయారుచేసిన వర్మి కంపోస్టు విక్రయాలను పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా కిలో వర్మి కంపోస్ట్ ప్యాకెట్ రూ.20కు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అరకిలో, కిలో, రెండు కిలోల ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మొక్క వేగంగా, ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వర్మీ కంపోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశా ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలవాల లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అక్షయ, నందిని గణితావధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌జిఎస్ కాలేజీ విశ్రాంత గణిత అధ్యాపకులు ఎస్.ఈశ్వరయ్య శెట్టి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు చేసిన గణితావధాన కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యాయులు బి.కరుణాకర్ రెడ్డి, మురుకుట్ల హనుమంతరావు, భూక్యా కల్పన, మాళావతు రాజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి - నందిగామ : మహిళపై అత్యాచార యత్నం చేసి, అసభ్యపదజాలంతో దూషించిన యువకుడిని కఠినంగా శిక్షించాలని మాజీ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు. విభరింతలపాడులో ఓ మహిళపై ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కొత్త ప్రవీణ్ అనే యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు బాధితురాలు చందర్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గాయాలపాలైన బాధితురాలు నందిగామ ప్రభుత్వాస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ పోలీసులకు సమాచారం తెలిపినా ఎవరూ స్పందించలేదని తాను బాధితురాలికి అండగా ఉంటానని జగన్మోహన్‌రావు తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

వరి దుబ్బులను కాల్చితే భూసారం కోల్పోతారు

ప్రజాశక్తి - వీరులపాడు : వరి దుబ్బులు కాల్చడం వల్ల రైతులు భూసారం కోల్పోతారని మండల వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్, గ్రామ వ్యవసాయ అధికారి షేక్ నీలోఫర్ రైతులకు సూచించారు. ఈ మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరులపాడు మండల పరిధిలో ఎల్లంకి, తాటి గుమ్మి, కొణతాల పల్లి, జయంతి, జుజ్జూరు, నరసింహారావు పాలెం గ్రామాల్లో చెరువులు వైరా కట్టలేరు ఏనుగడ్డ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ వాటి కింద మండలంలో పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారన్నారు. చాలా గ్రామాల్లో వరి కోతలు పూర్తయ్యాక రైతులు వరిదుబ్బులను కాల్చుతున్నారన్నారు. వ్యవసాయంలో కూలీల కొరత ఏర్పడటంతో యంత్రాలను వినియోగిస్తున్నారని, వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తున్నారని అన్నారు. గడ్డి వినియోగం తగ్గిపోయిందని, పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తున్నారని చెప్పారు. మిగతా రైతులు గడ్డిని పొలాల్లోనే వదిలేస్తున్నారన్నారు. తదుపరి పంటలకు భూములను సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని కాల్చుతున్నారన్నారు. దీనివల్ల భూసారం ముంపు పొంచి ఉందన్నారు. పంట పొలాల్లో పెద్ద ఎత్తున నిప్పు పెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు విపరీతమైన వేడితో భూసారం పోతుందన్నారు. నత్రజని పోషక పదార్థాల శాతం దిగుబడి తగ్గిపోతుందని చెప్పారు. భూమికి ఉపయోగపడే పీచు పదార్థాలుగా కాలిపోతున్నాయన్నారు. భూమికి అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటున్నాయన్నారు. భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతున్నాయని చెప్పారు. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, తొండలు అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుందని వివరించారు. గట్ల పక్కన మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కసారి బొగ్గు పాలవుతున్నాయన్నారు. ఆలస్యంగా కోతలకు వచ్చే పంటలు వరి కల్లం దగ్గరుండే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందన్నారు.

వరిగడ్డిని భూములను కలయ దున్నితే ఎన్నో ప్రయోజనాలుంటాయని తెలిపారు. సేంద్రియ కార్బన్ శాతం పెరిగి దిగబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

చావిడి అక్రమ కూల్చివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్, మెయిన్ రోడ్డు పక్కనే రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ గ్రామ చావిడి కూల్చి వేసిన వ్యక్తులపై ఏం చర్యలు తీసుకున్నారని అడిగిన విలేకర్ల పట్ల తహశీల్దార్, అర్‌డిఒలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విఆర్ఒ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూల్చిన వ్యక్తులు ఎవరో తమకు ఎలా తెలుస్తుంది? తమను ఎందుకు అడుగుతారా అంటూ అర్‌డిఒ, తహశీల్దార్ అసహనం వ్యక్తంచేశారు. చావిడిని అక్రమ కూల్చివేతపై సోమవారం తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ గ్రామసభల్లో వైసిపి నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయ్‌కి తహశీల్దార్ దురుసు సమాధానం చెప్పారు. చావిడి కూల్చివేతపై కలెక్టర్‌కు తెలియజేశామని, ఆ స్థలం ఆక్రమణకు గురి కాలేదని ఆర్‌డిఒ తెలిపారు. ఆ స్థలంలో భవనం నిర్మించనున్నట్లు ఆర్‌డిఒ తెలిపారు.

గ్రామ చావిడి ని కూల్చి వేస్తున్న దృశ్యం

విలువైన సామాగ్రి ఏమైంది?

కూల్చివేసిన గ్రామ చావిడిలో ఉన్న విలువైన సుమారు రెండు లక్షల సామాగ్రి ఏమైందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా అధికార పార్టీకి చెందిన కొంత మంది వ్యక్తులు కూల్చి వేస్తుంటే తహశీల్దార్ నిమ్మకు నీరెత్తినట్లుగా ఎందుకు ఉన్నారు. కూల్చివేసే విషయం తహశీల్దార్‌కు ముందే తెలుసని, అందుకే ఆమె అంతా కూల్చివేసిన తర్వాత రెవెన్యూ సిబ్బందిని పంపించడంలో ఆంతర్యం ఏమిటోనని పలువురు చర్చించుకుంటున్నారు. బ్రిటిష్ పాలనలో నిర్మించిన ఈ గ్రామ చావిడికి టేకు కలప ఉపయోగించారని, ఆ విలువైన కలపను కూడా కూల్ చేయాల్సిన వ్యక్తి స్వాహా చేశాడా లేదా అనేది కూడా రెవెన్యూ అధికారులు విచారణ చేయకపోవడం ప్రభుత్వ ఆస్తుల పట్ల వారికున్న బాధ్యత ఎలాంటిదో అర్థమవుతుంది.

ఫిర్యాదులో కలప లేదు - ఎస్ఐ

గ్రామ చావిడి కూల్చి వేసినట్లు విఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదులో కలప గురించి లేదని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ముత్యాల మధుసూదనరావు, జెసిబి డ్రైవర్ జానీ కూల్చివేశారని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసి చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ డీలర్ల సంక్షేమ నిధికి సహకరించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో ఉన్న 29వేల మంది డీలర్లకు ఉపయోగపడేలా సంక్షేమం నిమిత్తం కేరళ తరహా సంక్షేమ నిధి ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంక్షేమ వేదిక వినతిపత్రం సమర్పించారు. వేదిక రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల శేషగిరిరావు ఆధ్వర్యంలో విజయవాడలోని పౌరసరఫరాల కార్యాలయంలో మంత్రి మనోహర్‌ని సోమవారం వేదిక కార్యవర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా డీలర్ల వ్యవస్థకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డీలర్ల సమస్యలను విన్న మంత్రి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్ర రెడ్డి కోశాధికారి బుంగారాజు, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, జె శ్రీనివాసరావు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఇందిర కోశాధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్లను సన్మానిస్తున్న దృశ్య

నిషేధిత జాబితా నుంచి సర్వేనెంబర్ 322 తొలగింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

సర్వే నెం 322ను నిషేదిత జాబితాలో నుండి తొలగిస్తూ ఎమైండ్‌మెంట్ చేసినట్లు ఎపి గిరిజన కో అపరేటివ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సిమ్మసర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సిఫార్సు మేరకు 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్వే నెం 322ను నిషేధిత జాబితాలో తొలగిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు సంవత్సరాల నుండి పరిష్కారం చెయ్యకుండా వైవై కాలనీ నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే అధికారులు స్పందించి వైవై కాలనీని నిషేధిత జాబితా నుండి తొలగించాలని జిల్లా కలెక్టం, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దివి.ఈశ్వరరావు, కొనాల రాజశేఖర్, సిమ్మశర్తి నరసింహారావు, కేటావారపు రామమరావు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మక్కపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పశువులు పాక వేసి విద్యుత్ దీపాలు అలంకరించి ఏసుక్రీస్తు పశువులు పాకలో ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షితుల్ని చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు గొప్ప కరుణ శాంతి దయగలవాడని ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఏసుక్రీస్తు పునర్జన్మమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓర్పు, దయా, కరణ, శాంతియుతంగా నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేవతి, పిచ్చుశ్వరమ్మ, దుర్గారావు, శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె జాను, నాగమణి, అజ్మీర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో వేడుకలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ చెరుకూరి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు పుట్టుకను తెలుపుతున్న పశువుల పక్కన అద్భుతంగా ఏర్పాటు చేశారు. పాస్టర్ ముత్యాల థామస్ విద్యార్థులకు ఏసుక్రీస్తు ఉదంతాన్ని వివరించారు. విద్యార్థులతో పాటు సిబ్బంది కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

ఉపాధ్యాయుల సెలవు దరఖాస్తు పత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఉపాధ్యాయులకు సెలవు దరఖాస్తు పత్రాలు యుటిఎఫ్ విస్సన్నపేట శాఖ ఆంజనేయ జ్యువెలరీస్ అధినేత గోళ్ళ జగదీష్ సహకారంతో సోమవారం ఆవిష్కరించారు. దాతల సహకారంతో రూపొందించిన సెలవు దరఖాస్తుల పుస్తకం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యులు బిసిహెచ్‌వి.సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంటిబాబు, ఏ.మురళీ కృష్ణ, సీనియర్ నాయకులు బి.సత్యనారాయణ రెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, డి.రాంబాబు, వి.రవి, సిహెచ్.లక్ష్మయ్య పాల్గొన్నారు.

దరఖాస్తు పత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

చల్లపల్లిలో జీవో కాపీలు తగలబెడుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : భారత దేశంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేషనల్ కోఆపరేషన్ పాలసీలను ఉపసంహరించు కోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా సోమవారం స్థానిక రేవతి సెంటర్ లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ 3 నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన సూత్రాలు కట్టుబడి పని చేయటం లేదన్నారు. ఢిల్లీకి పాదయాత్ర చేసిన రైతులు పై అణిచివేత, బాష్ప వాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతమ్ బుద్ధ నగర్ జైల్లో రైతులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి ఆజాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పంజాబ్ మరియు హర్యానాలోని ఏపీఎంసీ మార్కెట్ లో సేకరణను అడ్డుకోవడానికి కార్పొరేట్ చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. .కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిపిఐ నాయకులు సురేంద్ర, కష్ణాజిల్లా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శివ నాగేంద్రం, శీలం నారాయణ, టీవీ లక్ష్మణ స్వామి, ఏఐటీయూసీ నాయకులు తాతయ్య, ఎం రామారావు, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, టి చంద్రపాల్, ఏఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు బి.వెంకట్రామయ్య , కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కె. శర్మ, సిఐటియు జిల్లా కార్యదర్శిఎండీ కరీముల్లా, కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.వి. గోపాలరావు, ఐద్వా జిల్లా నాయకులు కే రజిని, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండి యూనస్, మచిలీపట్నం మహిళా సంఘం నగర కార్యదర్శి కే సుజాత తదితరులు పాల్గొన్నారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ జి ఓ ప్రతులను దగ్ధం చేశారు.అ నంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కు వినతి పత్రం అందజేశారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేషనల్ కోఆపరేషన్ పాలసీలను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వక్కలగడ్డ లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వ్యతిరేక జీవో ను మంటల్లో వేసి సింహ నాయకులు తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మల్లుపెద్ది బోసు, నక్కా శ్రీను, దాసరి గోపాలకృష్ణ, కేసన సుబ్బారావు, దాసి దాసు,సిద్దాబత్తుల హేమాంజనేయ పాల్గొన్నారు.

26 నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నేక్ ట్రైనింగ్ సెంటర్లో ఈనెల 26 నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ప్రారంభిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. నరేశ్ కుమార్ సోమవారం ఒ‌క ప్రకటనలో తెలిపారు. 16 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వారు శిక్షణకు అర్హులని, శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. వివరాలకు 9392345939, 7660968899 సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంకలోని చర్చి పునర్నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వీర రాఘవయ్య ట్రస్ట్ అధ్యక్షులు విక్కుర్తి శ్రీనివాస్ రూ 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చర్చి పునర్నిర్మాణానికి నిధులు చాలక స్లాబ్ దశలో నిర్మాణ పనులు నిలిచిపోగా సంఘ పెద్దలు బందెల నాగబాబు, సోమేశ్వరరావు కలిసి సోమవారం అవనిగడ్డలో విక్కుర్తిని కలిసి పరిస్థితి వివరించగా వెంటనే స్పందించిన ఆయన తన వంతు సహాయంగా రూ 25 వేల మొత్తాన్ని సంఘ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు జీవ న్రాజు, బందెల శశిరేఖ, వీర రాఘవరత్నం పాల్గొన్నారు.

విక్కుర్తి శ్రీనివాస్‌తో మాట్లాడుతున్న సంఘ పెద్దలు

నాగాయలంకలో...

కిశోరి వికాసం శిక్షకులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కిశోరి వికాసం మండలస్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఏజిఆర్ఎస్ఎస్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసి కార్యక్రమంలో ఐసీడీఎస్ కంకిపాడు ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.బేబీశు కన్య, ఉయ్యూరు ఎంపీడీవో శేషగిరిరావు, పాల్గొని బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల్య వివాహాలపై అవగాహ న కల్పించారు. బాలికల విద్య, సంపూర్ణ ఆరోగ్యం, లింగ వివక్షత, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపులు, బాల్య వివాహాల అరికట్టడం, మానవ అక్రమరవాణ, ఆత్మరక్షణ నైపుణ్య ఉపాధిపై సవివరంగా తెలియచేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ బేబి సోరోజిని, పీహెచ్‌సీ వైద్యులు ఇంద్రావతి, ఎంఈవో సుధారాణి, నాగరాజు తదితరులు అంగన్వాడీ వర్కర్లు, మహిళాసంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, టీచర్లు, ఎఎ న్ఎంలకు శిక్షణ నిచ్చారు. **ప్రజాశక్తి -నాగాయలంక :** ఎంపీడీవో కార్యాలయంలో కిశోరి వికాసంపై మండల స్థాయి శిక్షకుల శిక్షణ సోమవారం నిర్వహించారు. 16 సచివాలయాల నుండి ఐదుగురు సభ్యుల చొప్పున 80 మంది హాజరయ్యారు. వీరందరికీ ఐసిడిఎస్ నుండి సిడిపిఓ శేషు కుమారి, సూపర్వైజర్ నిర్మల, ఐసిపిఎస్ నుండి కిషోర్, సునీత, స్కూల్ ఎడ్యుకేషన్ నుండి సునీత, దుర్గాప్రసాద్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, సిసి అనంతలక్ష్మి, కనక మహాలక్ష్మి, ఈవోపీఆర్డీ అప్పల నరసమ్మ ట్రైనింగ్ ఇచ్చారు. ఎండిఓ సీతారామ్ కుమార్, ఎమ్మార్వో హరినాథ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

చిరుద్యోగి చింత

- వివోఏగా తప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని 'మీకోసం'లో వినతి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : రాజకీయ ఒత్తిళ్లతో బుక్‌కీపర్ (వివోఏ) విధుల నుంచి తప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఓ చిరుద్యోగి వాపోయారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతిపత్రం అందించారు. తన కుటుంబానికి ఆసరాగా ఉన్న చిరుద్యోగాన్ని నిలపాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఉంగుటూరు మండలం ముక్కపాడు డ్వాక్రా గ్రూపు బుక్ కీపర్‌గా యల్లమల్లి సుధారాణి 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. 20 డ్వాక్రా గ్రూపులను ప్రభుత్వ మార్గదర్శకాలుక అనుగుణంగా పర్యవేక్షిస్తూ రికార్డులు నిర్వహిస్తున్నారు. గ్రూపుల్లో నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేవు. ఇటీవల కారణం చెప్పకుండా, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రికార్డులు స్వాధీనం చేసి బాధ్యతల నుంచి తప్పు కోవాలని డిఆర్‌డిఎ ఏపిఎం ఒత్తిడి చేస్తున్నట్లు సుధారాణి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నేతలు తనను వివోఏగా కొనసాగించడానికి అంగీకరించడం లేదని మౌకికంగా మాత్రమే చెపుతున్నారని, తన కుటుంబానికి ఆసరాగా ఉన్న చిరుద్యోగానికి భరోసా ఇవ్వాలని కోరారు. **భూ సమస్యలపై వినతులు :** బుడమేరు తవ్వకాల్లో సేకరించిన భూములకు పరిహారం ఇప్పించాలని ఉంగుటూరు మండలం తరిగొప్పల గ్రామానికి చెందిన ముప్పా నారాయణరావు, గడ్డం పద్మలు మీ కోసంలో వినతులు అందించారు. 2020 సంవత్సరంలో బుడమేరు తవ్వకాలకు తమ భూములు తీసుకున్నారని , పరిహారానికి తిప్పించుకుంటున్నారని వాపోయారు. తమకు రూ. నాలుగు లక్షలకుపైగా పరిహారం రావాల్సి ఉందని తెలిపారు. బందరు పరాసుపేట ఆంజనేయస్వామి గుడి సమీపంలోని అన్ సర్వే నివాస స్థలాల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని చందన్ భరత్ తదితరులు కోరారు. రిజిస్ట్రేషన్‌కు ఇచ్చిన జీవోలో సర్వే నంబర్‌లో లోపాన్ని సవరించడానికి సంవత్సరాల తరబడి అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలోని గ్రామకంఠం భూమిలో అక్రమ లే అవుట్ వేస్తున్నారని, దీనిపై చర్యలు తీసు కోవాలని బందరుకు చెందిన మురళీకృష్ణ వినతిపత్రం అందించారు.

త్యాగం, కరుణకు ప్రతీక క్రిస్మస్ : జెసి

- పలుచోట్ల ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

బందరులో కేక్ కట్ చేస్తున్న జెసి గీతాంజలి శర్మ

అవనిగడ్డ మండలంలో...

గుడివాడలో...

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, క్యాండిల్ లైటింగ్ సర్వీస్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు యొక్క శక్తివంతమైన త్యాగం కరుణ ద్వారా దైవిక సహాయం పొందగలమని అన్నారు.స్థానిక సంఘ సభ్యులు క్రిస్మస్ గేయాలు ఆలపించారు. తొలుత జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని స్వాగతం పలికి, అనంతరం వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఐపీసీ కరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా, దైవజనులు అప్పికట్ల జాషువా, సురేష్ ఐ వి ఎం, డాక్టర్ కిరణ్ పాల్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక సంత రోడ్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో ఏసుక్రీస్తు పుట్టుక వివరిస్తూ సంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం మర్యాదదేవి, ఎంపీపీ తుంగల సుమతి దేవి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు శాంతి సందేశాన్ని క్రిస్మస్ ప్రాధాన్యత గురించి ఎంపీడీవో వివరించారు. వైస్ ఎంపీపీ పులిగడ్డ పి చేశ్వరరావు, మండల పరిషత్ ఏవో రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విజయ జూనియర్ కాలేజ్ ఆవరణలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అతిథిగా విచ్చేసిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ వేమూలపల్లి సురేష్ విద్యార్థిని విద్యార్థులకు సెమీ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, శ్రీ వివేకానంద, విజయ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ప్రసాద్, విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

అలాగే దివి సీమ ఉప్పెన అనంతరం ఈ ప్రాంత పునర్నిర్మాణంలో క్రైస్తవ మిషనరీల పాత్ర ఎనలేనిది అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేత, ఎన్నారై బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని పాగోలు పంచాయితీ మేకా వారి పాలెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సండే స్కూల్ పిల్లలకు బహుమతులు, సంఘ సేవకులకు నూతన దుస్తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రార్ధనా మందిర నిర్మాణ కర్తల్లో ముఖ్యుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, రిటైర్డు ఈవోపీఆర్డీ దాసి సీతారామరాజు, మేడికొండ విజయ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** క్రీస్తు దేవుని కృపతో సర్వ మానవాళి సుఖసంతోషాలతో జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డులోని వికేఆర్, వి.ఎన్.బి ఆడిటోరియం ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, దైవ సేవకులు కపానందం, సిస్టర్ అంజలి, సజ్జా బర్నబాస్, కరుణాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రపంచంలో పుట్టుక రీత్యా మనుషులందరూ ఒకటేనని నవభారత్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇమామ్ అన్నారు. సోమవారం ముస్తాబాద్ స్కూల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మనుషులందరూ సమానమేనని, కుల మత భేదాలు లేకుండా ప్రజలందరూ జీవించాలని విద్యార్థులను కోరారు. సంఘ పెద్ద జాన్ పాల్, షేక్ జాకీర సుల్తానా, అశోక్ రాణి, షేక్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీల వివరాలను తెలియచేస్తున్న బసవేశ్వరరావు

సౌత్‌జోన్ పోటీలకు కృష్ణావర్శిటీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 26 నుంచి చెన్నై, ఎస్.ఆర్.ఎం.యూనివర్శిటీలో జరగబోయే దక్షిణ భారతస్థాయి అంతర విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో పాల్గొనబోయే కృష్ణా యూనివర్శిటీ జట్టును వర్శిటీ రెక్టార్ ఆచార్య మండవ బసవేశ్వరరావు ప్రకటించారు. సోమవారం కె.బి.ఎన్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన కళాశాలలు పాల్గొనే పోటీల అంశాల వివరాలతో కూడిన జాబితాను విడుదల చేశారు. కె.బి.ఎన్ కళాశాలలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన కృష్ణా తరంగ్ పోటీల్లో గెలుపొందిన కళాశాలల విద్యార్థులతో ఈ బృందాన్ని తయారుచేసినట్లు చెప్పారు. మొత్తం 58 మందితో కూడిన జట్టు ఈ నెల 25న చెన్నై బయలుదేరుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. సౌత్ జోన్‌కి ఎంపికైన కళాశాలలు, కె.బి.ఎన్.కళాశాల, ఒన్ యాక్ట్ ప్లే, స్కిట్, మైమ్, వెస్ట్రన్ వోకల్ సోలో, వెస్ట్రన్ ఇన్ స్ట్రుమెంటల్ సోలో, వెస్ట్రన్ గ్రూప్ సాంగ్ పి.బి.సిద్ధార్థ ఫోక్ ఆర్కెస్ట్రా, ఫైన్ ఆర్ట్స్ (మెహెందీ, రంగోలీ), క్లాసికల్ ఓకల్ సోలో, క్లాసికల్ ఇన్ స్ట్రుమెంటల్ సోలో, లైట్ ఓకల్, గ్రూప్ సాంగ్, క్లాసికల్ డ్యాన్స్ సిద్ధార్థ మహిళా కళాశాల, ఫోక్ డాన్స్, వక్తృత్వం నలంద కాలేజీ, క్విజ్, డిబేట్, క్లే మోడలింగ్, ఇన్‌స్టాలేషన్, ఆన్‌స్పాట్ పెయింటింగ్, స్పాట్ ఫొటోగ్రఫీ, కార్టూనింగ్, కొలేజ్, పోస్టర్ మేకింగ్, మిమిక్రీ

దక్షిణ భారతీయ స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ సిబిఎస్ విద్యార్థి

ప్రజాశక్తి - నందిగామ : ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు దక్షిణ భారతీయ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నందిగామ కాకతీయ సిబిఎస్ విద్యార్థి ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కాపా కార్తికేయ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అమేచరీ ఆక్వాటిక్ అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కృష్ణాజిల్లా

విజయవాడలోని గాంధీనగర్ మున్సిపల్ పూల్ ఈ పోటీలను నిర్వహించనున్నారు. కాకతీయ పాఠశాల విద్యార్థి ఎస్.కీర్తన్ అనే విద్యార్థి గ్రూప్ టు విభాగంలో బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్స్ 100 మీటర్స్ విభాగంలో ఎంపిక అయ్యాడు. రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి, జాతీయ స్థాయికి ఎంపికవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ రవీంద్రనాథ్ కాపా , భారతి , పాఠశాల డైరెక్టర్ కార్తికేయ కాపా, సుష్మా, ప్రిన్సిపాల్ సత్యమూర్తి, ఉపాధ్యాయులు, స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్ అభినందించారు. జాతీయ స్థాయిలో నందిగామ పేరును ఉత్తమ ప్రదర్శన కనపరచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండ లంలోని మక్కపేట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గణిత ఉపాధ్యాయులు రేవతి, పిచ్చేశ్వరమ్మ గణితంలో శ్రీనివాస రామానుజన్ సేవలను విద్యార్థులకు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చిత్రాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో గణితం నేర్చుకోవాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గారావు, డి.శ్రీనివాసరావు రెడ్డి, షేక్ జాను నాగమణి అజ్మీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోరుతూ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల పంచాయితీ పరిధిలో చెవిటికల్లు రోడ్డుకిరువైపులా నివాసం ఉంటున్న పేదలు తమ ఇళ్లను క్రమబద్ధీకరణ చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధితులూ సోమవారం విజయవాడలో కలెక్టరేట్లో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కంచికచర్ల గ్రామంలోని ఆర్ఎస్ నెంబర్ 720/1, 721, 719/1, 722 గత 50 సంవత్సరాలుగా చెవిటికల్లు రోడ్డు ఇరువైపులా ఉన్న జిల్లా పరిషత్ స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తూ ఉన్నామని తెలిపారు. అందుకు సంబంధించి 2002లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జిల్లా పరిషత్ వారికి ఇళ్ల పట్టాలకు ఆర్జీ పెట్టుకున్నామన్నారు. జిల్లా పరిషత్ వారు నివాస దారులు అందరూ దారిద్య రేఖ దిగువన ఉన్నందున అర్హులు అని రెగ్యులరైజ్ చేయమని పంచాయతీ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ వారికి 29/1/2002న సిఫారసు చేసినా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. తరువాత 2008 లో 4/2/ 2008న జిల్లా పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ వారికి రిపోర్టు ఇచ్చినట్లు తెలిపారు. ఆ రిపోర్టుని ఆధారంగా చేసుకొని జిల్లా పరిషత్ వారు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని, చర్చించి రిజల్యూషన్ నెంబర్

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం కార్యాలయం వద్ద వినతిపత్రం చూపుతున్న కళ్యాణ, తదితరులు

245, 23/3/2008న ఆమోదించినట్లు తెలిపారు. కానీ ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని, న్యాయం జరగకపోగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి వ్యాపారం కొరకు నివాస స్థలాలు అడ్డంగా ఉన్నాయని తొలగించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు నాయకులు సోమేశ్వరరావు స్థానిక పెద్దలు కేవీ, బర్రె.వాసు, మహ్మద్ అబ్దుల్ రజాక్, కట్ట దుర్గారావు, నరేషు, దాసరి వెంకట్రావు, పెద్ద అబ్బాయి పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో ఎపి క్రీడాకారులు రాణించాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ అధికారులకు, కోచ్‌లకు క్రీడారంగంలో అమలుచేయాల్సిన అంశాలపై సోమవారం ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు రాణించే దిశగా, పతకాలు సాధించి ఎపిని ముందంజలో ఉంచేలా వారిని ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులకు కల్పించే వసతులు, సౌకర్యాలపైనే వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 17వ తేదీ వరకూ ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయస్థాయి క్రీడాపోటీలకు సంబంధించి క్రీడాకారులకు కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణను అందించాలని, దానికోసం కోచ్‌లు వ్యూహాత్మకంగా శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైతే శిక్షణ ఇచ్చేందుకు సామర్థ్యం కలిగిన కోచ్‌లను డెప్యూటేషన్ మీద శిక్షణ శిబిరానికి తీసుకురావాలన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఏపీ క్రీడాకారులు భారీగా పతకాలు సాధించాలన్నారు.

దిశా నిర్దేశం చేస్తున్న అనిమిని రవి నాయుడు

స్కేటర్ జెస్సీరాజ్‌కు అభినందన

ప్రధానమంత్రి బాలపురస్కార్-2025 అవార్డు గ్రహీత స్కేటర్ జెస్సీరాజ్ విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడిని సోమవారం కలిశారు. స్కేటింగ్‌లో ఇప్పటివరకూ సాధించిన పతకాలు, అవార్డుల గురించి ఆమె వివరించారు.

బోసియా నేషనల్స్ పోస్టర్ ఆవిష్కరణ

2025 జనవరి 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ విశాఖలోని స్టీల్‌ప్లాంట్ క్యాంపస్‌లో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఆధ్వర్యంలో 9వ బోసియా సబ్ జూనియర్, సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను నిర్వాహకుల కోరిక మేరకు శాప్ చైర్మన్ రవినాయుడు సోమవారం ఆవిష్కరించారు.

బందోబస్త్ ఏర్పాట్లు పర్యవేక్షించిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ : భవానీ దీక్షల విరమణ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సోమవారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్ నందు సి.సి.కెమెరాల ద్వారా అన్ని ముఖ్య ప్రదేశాల్లో యాత్రికుల రద్దీని పరిశీలించి ఆయా సెక్టార్లలో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు ఇచ్చారు. ముఖ్య ప్రదేశాలు అయిన వినాయక టెంపుల్, సీతమ్మ వారి పాదాలు, బస్టాండ్ రైల్వే స్టేషన్ మొదలగు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల లైవ్ వీడియోలను పరిశీలించారు. అస్త్రం యాప్ ద్వారా నగరంలోని ట్రాఫిక్ రద్దీని పరిశీలించి ట్రాఫ్ఫిక్ అధికారులకు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో పోలీస్ కమీషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి దుర్గా ఘాట్ నుండి మొదలు పెట్టి గిరి ప్రదక్షణ చేయు ప్రాంతాలైన కుమ్మరిపాలెం, సితార, మిల్క్ ప్రాజెక్ట్, చిట్టినగర్, శ్రీనివాస్ మహల్ సెంటర్, బ్రహ్మ వీధి గుండా రథం సెంటర్, వినాయక టెంపుల్ వరకు పరిశీలించి ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహించు సిబ్బందికి భవాని యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా విధులు నిర్వహించాలని అప్రమత్తం

చేసారు. అనంతరం సీతమ్మ వారి పాదాలు సమీపంలోని హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి, యాత్రికుల కోసం అక్కడ ఏర్పాటు చేసిన వసతుల గురించి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో వచ్చిన భవానీలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియా విస్తరించేందుకు బారికేటింగ్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమి షాలి, ఎ.డి.సి.పి.జి.రామకృష్ణ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భవానీలకు సౌకర్యాలు పెంచండి : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : భవానీ దీక్షలో విరమణ సందర్భంగా యాత్రికులకు సదుపాయాలు పెంచాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం భవాని దీక్ష విరమణ విధుల్లో ఉన్న వారితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ పెరగటం వల్ల సౌకర్యాలను ఇంకొంచెం పెంచాలని కోరారు. ఎప్పటికప్పుడు స్టాక్‌లో వాటర్ బాటిల్స్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. స్నానాలకు, ఇతర అవసరాలకు మరింత నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎప్పటికప్పుడు వర్కర్లతో పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు.

గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషాను సత్కరిస్తున్న దృశ్యం

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాస్టర్ ఎలీషాకు చోటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మోగులూరి ఎలీషాకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. విజయవాడలోని తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురిని గుర్తించి విజయవాడలో ఠాగూర్ గ్రంథాలయంలో వారిని సన్మానించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేసి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్ యువి.రత్నం మాట్లాడుతూ గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న సేవలను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేయాలన్నారు. జాతీయ కన్వీనర్ డాక్టర్ ఉషారాణి, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ బాలచందర్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ మురళీకష్ణ ,వివిధ రంగాల అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.